# దేశ అస్తిత్వాన్ని కాపాడేది యువ నాయకత్వమే

## యూత్ పార్లమెంటులో యువత తదితర అంశాలపై వారి ప్రాముఖ్యతను చాటుకున్నారు

### జిల్లా అదనపు కలెక్టర్ గరిమ అగ్రవాల్



సిద్దిపేట, 04 మార్చి (వాయిస్ టుడే బ్యూరో ప్రతినిధి) పార్లమెంటరీ సంస్థల పనితీరును యువత అర్థం చేసుకునేందుకు వీలుగా, యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ (ఎన్ వై కె ఎస్) భారత దేశంలోని అన్ని రాష్ట్రాల్లో, జిల్లా స్థాయిలో యూత్ పార్లమెంట్ నిర్వహించరు.నెహ్రూ యువ కేంద్ర సిద్దిపేట ఆధ్వర్యంలో జిల్లా స్థాయి నైబర్‌హుడ్ యూత్ పార్లమెంట్ (ఎన్ వై ఎల్ పి) 2024, సిద్దిపేట పట్టణంలోనీ విపంచి కళ నిలయంలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అదనపు కలెక్టరు గరిమ అగ్రవాల్ హాజరై జ్యోతి ప్రజ్వలన గావించి స్వామి వివేకానంద పటానికి పూల పూలమాలవేసి నివాళులర్పించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టరు మాట్లాడుతూ యువతలో నాయకత్వ లక్షణాలను పెంపొందించడం ద్వారా వారు తమ పూర్తి సామర్థ్యాన్ని గ్రహించేలా మరియు ఈ ప్రక్రియలో దేశ నిర్మాణానికి సహకరించేలా ఇలాంటి వేదికలు ఉపయోగపడతాయని తెలిపారు.యూత్ పార్లమెంట్ సెషన్‌లో లేవనెత్తిన అంశాలు యువత అభివృద్ధి, సామాజిక-ఆర్థిక అభివృద్ధి, శాంతి %డ% భద్రతకు సంబంధించినవి, మానవ హక్కులు, ఆరోగ్యం మరియు విద్య, నైపుణ్యం,జీవనోపాధి, ఉపాధికి సంబంధించిన అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.

#### నైబర్‌హుడ్ యూత్ పార్లమెంట్ లక్ష్యాలు

వివిధ స్థాయిలలో సంస్థాగత వేదికను రూపొందించడం ఈ కార్యక్రమాల ప్రధాన లక్ష్యాలు, యువత వివిధ సమస్యలపై తమ అభిప్రాయాలను వ్యక్తీకరించడం మరియు వారి జీవితాలను ప్రభావితం చేసే అటువంటి సమస్యలు/ఆందోళనల పట్ల స్థానిక పరిపాలన దృష్టిని ఆకర్షించడం మరియు యువతకు ప్రత్యక్షంగా బహిర్గతం చేయడం. మాక్ పార్లమెంట్ ప్రోగ్రామ్ ద్వారా పార్లమెంటరీ విధానాల చట్రంలో తోటి యువతతో సంభాషణలో పాల్గొండం వలన, ప్రభుత్వం యొక్క వివిధ కార్యక్రమాల గురించి యువతకు అవగాహన మరియు దాని ప్రభావాన్ని చర్చించి మరియు వారి అనుభవాలు మరియు ఆలోచనలను పంచుకుంటుందిబీ పంచాయతీరాజ్ వ్యవస్థ, రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యంగా యువతకు సంబంధించిన వివిధ సమస్యలపై చర్చ జరిపి,వివిధ అంశాలపై అవగాహన కల్పించడం జరిగింది.వివిధ శాఖల జిల్లా అధికారులు తమ తమ శాఖల ద్వార ప్రజలకు లబ్ధి చేకూరే వివిద విధానాలు, సంస్కరణలు, ప్రభుత్వ పథకాల గూర్చి అవగహన కల్పించారు.

మై భారత్ పోర్టల్ రిజిస్ట్రేషన్ %డ% బ్రీఫింగ్, న్యూ ఇండియాపై సబ్జెక్ట్ ఎక్స్‌పర్ట్ సెషన్స్, న్యూ ఇనిషియేటివ్స్-చంద్రయాన్, కోవిడ్ వ్యాక్సినేషన్ మొదలైన వివిధ రంగాలలో ఇటీవలి కాలంలో దేశం సాధించిన వైనిక మరియు సాంకేతిక విజయాల గురించి తెలియజేశారు.విజన్ ఆఫ్ ఇండియాఏ2047, నారీశక్తి - మహిళా రిజర్వేషన్ మరియు మహిళల ప్రభావం నారీ శక్తి వందన్ అధినియం, జన్ ధన్ యోజన, బేటీ బచావో బేటీ పఢావో, స్వానిధి ద్వారా సాధికారత, స్థానిక సమస్యలపై మాక్ పార్లమెంట్ అనుకరణలో భాగంగా వివిధ కళాశాల యువత గల మెత్తారు. భారత రాజ్యాంగం మరియు చట్టాలపై మెరుగైన జ్ఞానం మరియు అవగాహన.ప్రపంచవ్యాప్తంగా, జాతీయ యువజన పార్లమెంటులు క్రియాశీల-పౌరసత్వాన్ని ప్రోత్సహించడానికి విశ్వసనీయమైన యంత్రాంగాలుగా ఉద్భవించాయి. ప్రపంచవ్యాప్తంగా యువత పార్లమెంటరీల నిర్మాణం, కూర్పు మరియు నిర్వహణ విధానాలలో తేడాలు ఉన్నప్పటికీ, యువతకు నిర్దిష్టమైన యువత సంబంధిత సమస్యలు మరియు ముఖ్యంగా, జాతీయ ప్రాముఖ్యత ఉన్న విషయాలపై వారి దృక్కోణాలను పంచుకోవడానికి ఆందోళనలను వ్యక్తీకరించడానికి వేదికలను అందిస్తుంది. డా.పల్లవి సైంటిస్ట్,అగ్రికల్చర్ పాలిటెక్నిక్ కళాశాల వారు మిల్లెట్స్ ఉపయోగాల గూర్చి అరోగ్యకరమైన చిరు ధాన్యాల పై యువతకు అవగాహన కల్పించారు.అలాగే పార్లమెంటరీ ప్రజాస్వామ్యం మరియు సుపరిపాలన సూత్రాలు మరియు ఆచరణలో యువకుల విజ్ఞానం, నైపుణ్యాలు మరియు సామర్థ్యాలను పెంపొందించడంలో యూత్ పార్లమెంట్‌లు నిజానికి కీలకపాత్ర పోషిస్తున్నాయి అని తెలిపారు.

ఈ కార్యక్రమానికి జిల్లా కార్యక్రమ అధికారి జి కిరణ్ కుమార్, లీడ్ బ్యాంకు మేనేజర్ సత్యజిత్ సెట్విన్ డిస్టిక్ ట్రైనింగ్ కోఆర్డినేటర్ అమీనా బాను, జిల్లా యువజన క్రీడా అధికారి నాగేందర్, ఉమెన్స్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ జి జీవన్ కుమార్, అకాడమిక్ మోనిటరింగ్ ఆఫీసర్ బేటి భాస్కర్, డాక్టర్ అయోధ్య రెడ్డి డి ఎంసి కోఆర్డినేటర్ వాసవి, పల్లవి అగ్రికల్చర్ పాలిటెక్నిక్ కళాశాల సైంటిస్ట్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం బోగి కృష్ణయ్య (మాక్ పార్లమెంట్ లో ప్రొటెం స్పీకర్ ), పల్లవి, సువర్ణ దేశబోయిని నర్సింలు నేషనల్ యూత్ అవార్డు, అధికం రాజు గౌడ్ యువజన సంఘం అధ్యక్షుడు, బాయికాడ లక్ష్మణ్, నర్సింలు, కమ్మ శ్రీనివాస్, పులి ప్రవీణ్ ,సంజయ్ చిన్నరాంగారి వాలంటీర్లు పాల్గొన్నారు.

# మండుతున్న భానుడు

### పలు జిల్లాల్లో 4 నుంచి 5 డిగ్రీలు పెరిగిన ఉష్ణోగ్రతలు

హైదరాబాద్, మార్చి 4: వేసవి ప్రారంభమైందో లేదో అప్పుడే తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 4 నుంచి 5 డిగ్రీల మేర ఒక్కసారిగా పెరిగింది. ఇప్పటికే అన్ని జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలకు చేరుకున్నాయి. ఉత్తర తెలంగాణ జిల్లాలైన ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాల్లో వడగాలులు ప్రారంభమయ్యాయి. సాధారణంగా ఏప్రిల్ రెండోవారం, మే నెలలోనే ఇంతలా ఎండ తీవ్రతలను చూస్తుంటాం. కానీ ఈ ఏడాది కాస్త ముందే ఎండలు మండిపోతున్నాయి. ఇండస్ట్రీయల్ ఏరియాలో ఎండ మరీ ఎక్కువగా ప్రభావం చూపుతుందని వాతావరణ నిపుణులు పేర్కొంటున్నారు. ఏపీలోనూ మార్చి నుంచే తీవ్రస్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదయ్యే సూచనలున్నాయని రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ హెచ్చరికలు జారీ చేసింది. ఎండలపై సమాచారం కోసం విపత్తు నిర్వహణ సంస్థ 112, 1070, 18004250101 టోల్ ఫ్రీ నంబర్లు ఏర్పాటుచేశారు.



# కరువు నష్టం అంచనా వేయాలి

### సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి

నల్లగొండ, మార్చి 4 : ఎండుతున్న పంటలను మంత్రులు క్షేత్రస్థాయిలో పరిశీలించాలని, అధికారులు కరువుపై పంట నష్టపరిహారం అంచనా వేసి ప్రభుత్వానికి పంపాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి కోరారు. నల్లగొండ పట్టణ సమీపంలోని కేశరాజు పల్లిలో నీరు లేక ఎండుతున్న వరి పొలాలకు ట్యాంకర్ ద్వారా రైతులు నీళ్లు పెడుతున్న విషయం నమస్తే తెలంగాణలో ప్రచురితం కాగా వారు అక్కడికి వెళ్లి వరి పొలాలను పరిశీలించారు. అనంతరం కలెక్టర్ దాసరి హరిచందనకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాశం, పట్టణ కార్యదర్శి ఎండీ సలీం, జిల్లా కమిటీ సభ్యులు వీరపల్లి వెంకటేశ్వర్లు, పాలడుగు నాగార్జున, దండెంపల్లి సత్తయ్య, తుమ్మల పద్మ, పాల్గొన్నారు.

# ప్రేమించాలని వేధింపులు.. యువకుడి హత్య



మల్యాల, మార్చి 4: ఒకే సామాజిక వర్గం.. దూరపు బంధువైన ఓ యువతిని ప్రేమించాలని వేధించిన ఘటనలో యువకుడు యువతి కుటుంబసభ్యుల చేతిలో దారుణ హత్యకు గురయ్యాడు. యువకుడు కత్తితో దాడి చేయగా యువతి కుటుంబ సభ్యులు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటన సోమవారం జగిత్యాల జిల్లా మల్యాల మండలం తక్కళ్లపల్లిలో జరిగింది. పెగడపల్లి మండల కేంద్రానికి చెందిన భోగ మహేశ్(25) వెల్డింగ్ పనులు చేస్తూ జీవనోపాధి పొందుతున్నాడు. అతనికి దూరపు బంధువు అయిన మల్యాల మండలం తక్కళ్లపల్లికి చెందిన ఓ యువతిని ప్రేమించాలని వేధించడంతో ఆమె కుటుంబ సభ్యులకు తెలిపింది. దీంతో వారు ఇటీవలే మల్యాల పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అయినా.. మహేశ్‌లో మార్పు రాలేదు. సోమవారం మధ్యాహ్నం 2 గంటల ప్రాంతంలో తక్కళ్లపల్లిలోని యువతి ఇంటికి వెళ్లాడు. ఈ క్రమంలో కొద్దిసేపు మహేశ్‌కు, యువతి కుటుంబ సభ్యులకు వాగ్వాదం జరిగింది. ఈ క్రమంలో మహేశ్ వెంట తెచ్చుకున్న కత్తితో యువతి తాత నర్సయ్యను ఛాతీలో పొడిచాడు. యువతి తల్లి భైరి సత్తవ్వ తొడపై, యువతి తమ్ముడు మనోజ్ చేతిపై పొడిచాడు. అప్రమత్తమైన ఆమె కుటుంబ సభ్యులు ప్రతిఘటించి బండరాయితో మహేశ్ తలపై బాదడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘర్షణలో తీవ్రంగా గాయపడిన యువతి కుటుంబ సభ్యులను స్థానికులు 108 ద్వారా జగిత్యాల ఏరియా దవాఖానకు తరలించారు. విషయం తెలుసుకున్న మల్యాల సీఐ దామోదర్‌రెడ్డి, ఎస్సై అబ్దుల్రీం ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. జగిత్యాల డీఎస్పీ రఘుచందర్ జగిత్యాల ఏరియా దవాఖానకు వెళ్లి క్షతగాత్రులను, మృతదేహాన్ని పరిశీలించారు. ఇరు కుటుంబాల సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు మల్యాల సీఐ దామోదర్‌రెడ్డి తెలిపారు.

# యాదాద్రి అదనపు కలెక్టర్ సస్పెన్షన్

### ఎన్నికల సంఘానికి తప్పుడు సమాచారంతో వేటు



హైదరాబాద్, మార్చి 4 భువనగిరి కలెక్టరేట్: ఒకే పార్లమెంట్ పరిధిలో మూడేండ్ల సర్వీసు పూర్తయినా, కానట్లుగా ఎన్నికల సంఘానికి తప్పుడు సమాచారం ఇచ్చిన భువనగిరి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఏ భాస్కర్‌రావును ప్రభుత్వం స స్పెండ్ చేసింది. భువనగిరి లోక్‌సభ అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారిగా ఉన్న భాస్కర్‌రావు బదిలీ కాకూడదని తప్పు సమాచారం ఇచ్చినట్టుగా నిర్ధారించుకుని సోమవారం రెవెన్యూ శాఖ కార్యదర్శి నవీన్ మిట్టల్ సస్పెన్షన్ ఆదేశాలు జారీ చేశారు.

# విద్యుత్తు వైరు తెగిపడి ముగ్గురి మృతి

### వరంగల్ జిల్లా మోత్యాతండాలో విషాదం



పర్వతగిరి, మార్చి 4: విద్యుత్తు తీగలు తెగిపడి ముగ్గురు మృత్యువాతపడగా.. తీవ్రంగా గాయపడిన ఓ బాలుడు ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్నాడు. ఈ ఘటన వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం మోత్యాతండాలో సోమవారం రాత్రి చోటుచేసుకున్నది. మోత్యాతండా ప్రజలు సంతోషంగా దుర్గమ్మ పండుగ జరుపుకుంటున్నారు. సోమవారం బోనాలు కూడా సమర్పించారు.

మంగళవారం పండుగ కోసం బంధువులను పిలుచుకున్నారు. ఈ సందర్భంగా తండావాసులు తమ ఇండ్ల ముందు టెంట్లు వేసుకుంటున్నారు. ఈ క్రమంలో రాత్రి 8 గంటల సమయంలో తండాకు చెందిన భూక్యా రవి(30) టెంట్ వేస్తుండగా స్ట్రీట్ లైట్ విద్యుత్తు తీగ తెగి అతడి ఇంటి ముందు పడింది. ఆ సమయంలో రవితోపాటు అక్కడే ఉన్న రవిబావ రాయపర్తి మండలం గట్టికల్‌కు చెందిన గుగులోత్ దేవేందర్(32), టెంట్ వేసేందుకు వచ్చిన మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం జమస్తాన్‌పురానికి చెందిన సునీల్(20)లకు విద్యుత్తు షాక్ తగిలింది.

ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన దేవేందర్, సునీల్ అక్కడికక్కడే మృతిచెందగా.. దవాఖానకు తీసుకెళుండగా రవి మార్గమధ్యంలో మృతిచెందాడు. కాగా.. రవి కుమారుడు జస్వంత్(4) తీవ్ర గాయాలతో ఎంజీఎం దవాఖానలో చికిత్స పొందుతున్నాడు. ఈ ప్రమాదంతో తండాలో తీవ్ర విషాదం నెలకొంది. విద్యుత్తు సిబ్బంది నిర్లక్ష్యం వల్లే ఓవర్ లోడ్‌తో తీగలు తెగిపడ్డాయని, గతంలో ఓవర్‌లోడ్ విషయమై అనేకమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోలేదని గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



# రానున్న వేసవి కాలంలో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా త్రాగునీరు అందించాలి

సిద్దిపేట, 04 మార్చి (వాయిస్ టుడే బ్యూరో ప్రతినిధి) రాబోయే వేసవిలో తాగు నీటి ఎద్దడి లేకుండా జిల్లాలలో మిషన్ భగీరథ పైన స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని రాష్ట్ర పంచాయతీరాజ్ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా అధికారులను ఆదేశించారు. సోమవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర పంచాయతీరాజ్ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా అన్ని జిల్లాల స్థానిక సంస్థల అదనపు కలెక్టర్లు, జిల్లా పంచాయతీ, మిషన్ భగీరథ, డీఆర్డీఏ అధికారులతో విడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ విడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర పంచాయతీరాజ్ ప్రిన్సిపల్ సెక్రటరీ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు రాష్ట్ర పంచాయతీ రాజ్ మరియు రూరల్ డెవలప్మెంట్ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు రాబోయే వేసవి రానున్న వేసవి కాలంలో ప్రజలు త్రాగునీటికి ఎలాంటి ఇబ్బంది పడకుండా రాష్ట్ర వ్యాప్తంగా అవసరమైన మేర నీటిని అందించేందుకు ప్రణాళికలు రూపొందించాలి. స్పెషల్ డ్రైవ్ లో భాగంగా మార్చి 7-15 తేది వరకు గ్రామాల్లో త్రాగునీటి పైప్ లైన్లు, వాటర్ ట్యాంకుల మరమ్మత్తులు చేపట్టి త్రాగునీటి పంపిణీకి చర్యలు తీసుకోవాలి అన్నారు. వేసవిలో త్రాగునీటి పంపిణీ కొరకు ప్రణాళిక అమలు చేయడంలో భాగంగా అవసరమైన సాంకేతిక అనుమతులు పొంది పనులు ప్రారంభించేందుకు అధికారుల సమన్వయంతో కృషి చెయ్యాలని తెలిపారు. జిల్లాలలోని మారుమూల ప్రాంతాల ప్రజలకు సైతం సకాలంలో త్రాగునీరు అందే విధంగా జిల్లా అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుండి జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్, డిఆర్డిఏ పీడి జయదేవ్ ఆర్యా, డిపిఓ దేవకీదేవి, మిషన్ భగీరథ ఎస్ ఈ శ్రీనివాస్ చారి పాల్గొన్నారు.



# ప్రజా సమస్యల ఫిర్యాదులను తక్షణమే పరిష్కారం చేయాలి

### - జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి

సిద్దిపేట, 04 మార్చి (వాయిస్ టుడే బ్యూరో ప్రతినిధి) ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే సమస్యలకు అధిక ప్రాధాన్యతనిస్తూ వచ్చిన ఫిర్యాదులకు సత్వరమే పరిష్కార మార్గం చూపాలని జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్ తో కలిసి జిల్లా కలెక్టర్ స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయప్రయాలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 42 ఫిర్యాదులు, వాటిని వెంటనే సంబంధిత అధికారులు పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ నాగ రాజమ్మ, డీఆర్డీఏ పిడి జయదేవ్ ఆర్యా, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# షాదీ ముబారక్ చెక్కుల పంపిణి చేసిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్



నగరం లోని న్యూ అంబేద్కర్ భవన్ లో ఏర్పాటు చేసిన కల్యాణ లక్ష్మి, మరియు షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలొ ముఖ్యఅతిథిగా పాల్గొన్న అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మాకంగా నిర్వహిస్తున్న షాదీ ముబారక్ పథకం పెళ్లి చేసిన ఆడబిడ్డ కుటుంబానికి భారం కాకుండా ఆర్థిక సహాయం కింద లక్ష నూటపదహారు రూపాయల విలువ గల చెక్కులను నగరంలో 316 మంది లబ్దిదారులకు ఈ రోజు అందించడం జరిగిందని తెలిపారు, భారతీయ జనతా పార్టీ కేంద్ర ప్రభుత్వం కూడా సాబ్ కా సాత్ సాబ్ కా వికాస్ అనే లక్ష్యం తో పని చేస్తుందని,ఇందూర్ అర్బన్ లొ మైనారిటీల అభివృద్ధి, సమస్యల పరిష్కారం పై ప్రత్యేక ద్రుష్టి పెడతానని తెలిపారు.ఈ కార్యక్రమం లో, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కూమర్ గౌడ్, ,నగర మేయర్ , దండు నీతు కిరణ్ మరియు బీజేపీ మున్సిపల్ డీప్యూటీ ఫ్లోర్ లీడర్ న్యాలం రాజు , బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు, నాగోళ్ళ లక్ష్మి నారాయణ,కార్పొరేటర్స్ మాస్టర్ శంకర్, , బైకన్ మధు, మరియు బీజేపీ మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు ఖైజార్ చౌష్,నార్త్, సౌత్ మండలం ఎమ్మార్వో లు, ఆర్ ఐ లు, బీజేపీ నాయకులు, ఆనంద్, పవన్ ముందడ, మఠం పవన్, సందీప్, స్వామి యాదవ్,నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.